




ధర్మారంలో వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్, హాజరైన వ్యాపారులు

# అన్నివర్గాలకు అండగా ఉంటా

- వ్యాపారుల సంక్షేమానికి కృషి చేస్తా
- ధర్మారాన్ని సుందరంగా తీర్చిదిద్దుతా
- కాంగ్రెసోళ్ల ఆపద మొక్కులను నమ్మద్దు
- అభివృద్ధిని చూసి కారుకు ఓటేయండి
- ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్
- ధర్మారంలో వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనం

ధర్మారం, అక్టోబర్ 29: 'నియోజకవర్గంలోని అన్ని వర్గాలకు అండగా ఉంట..రాజకీయంగా తన ఉన్నతికి సహకరిస్తున్న వ్యాపారుల సంక్షేమానికి కృషి చేస్తా' అని ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రకటించారు. తెలంగాణ సిద్ధించిన తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో ధర్మారం మండలాన్ని అభివృద్ధి చేసిన. మళ్లీ గెలిపిస్తే మౌలిక వసతులు కల్పించి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఎన్నికల వేళ అది చేస్తాం..ఇది చేస్తాం..అంటూ ఆపద మొక్కులతో ప్రజల ముందుకు వచ్చే కాంగ్రెసోళ్లను నమ్మవద్దని సూచించారు. వారిని నమ్మితే నిండా ముంచుతరని హెచ్చరించారు. ఇందుకు కర్ణాటకలోని దౌర్భాగ్య పరిస్థితులే నిదర్శనమని చెప్పారు. ఆదివారం ధర్మారంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ తొమ్మిదన్నరేండ్ల పాలనలో వినూత్న సంక్షేమ పథకాలు తెచ్చి పేదల బతుకుల్లో వెలుగులు నింపారని కొనియాడారు. బీసీబంధు, దళితబంధు, మైనార్టీ బంధు లాంటి పథకాలతో అణగారినవర్గాలు, వృత్తిదారులకు ఆర్థిక భరోసా కల్పించారని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతాంగం గోస తీర్చారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని చెప్పారు. వ్యాపారులు అభివృద్ధిని చూసి కేసీఆర్‌కు హ్యాట్రిక్ సీఎంగా చేయాలని పిలుపునిచ్చారు. 2026లో ధర్మారం ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటయ్యే అవకాశం ఉన్నదని, దీంతో ధర్మారం మరింత అభివృద్ధి చెందే పరిస్థితి ఉంటుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న తనను ఆదరించాలని కోరారు. వచ్చే నెల 30న కారు గుర్తుకు ఓటేసి దీవించాలని అర్థించారు. మళ్లీ గెలిపిస్తే వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తానని, రూ. కోటి వెచ్చించి బస్టాండ్ నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీడీవో ఆఫీసు ఎదుట గల క్రీడా స్థలాన్ని అభివృద్ధి చేసి మినీ స్టేడియంగా తీర్చిదిద్దానని, ఇక్కడ యోగా భవనం, జిమ్, వాకింగ్ చేసుకోవడానికి సౌకర్యం, వ్యాపారులు కోరినట్లుగా సులభ కాంప్లెక్స్ నిర్మాణం, అద్దె భారాన్ని తగ్గించడానికి ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో అద్దె షెటర్లనిర్మాణం, సమీకృత వార సంత ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచాలని విజ్ఞప్తి చేశారు. సమావేశానికి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాస తిరుపతిరావు అధ్యక్షత వహించగా జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, సర్పంచ్ పూస్కూరు జితేందర్‌రావు, ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, జిల్లా సభ్యుడు పూస్కూరు రామారావు, ధర్మపురి ఆలయ బోర్డు సభ్యుడు జైన రాజమౌళి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, గుర్రం మోహన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మిట్ట తిరుపతి, కోఆప్షన్ సభ్యులు ఎండీ సలామొద్దీన్, ఎండీ రఫి, ఉప సర్పంచు ఆవుల లత పాల్గొన్నారు.

# సమష్టిగా పనిచేసి సత్తా చాటండి



మంత్రి కేటీఆర్‌ను కలిసిన నాయకులు అయిల రమేశ్, బాలాజీరావు, రవీందర్‌సింగ్, తదితరులు

- నియోజకవర్గ నేతలకు మంత్రి కేటీఆర్ సూచన

సుల్తానాబాద్‌రూరల్,అక్టోబర్ 29: సమష్టిగా పనిచేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటాలని మంత్రి కేటీఆర్ సుల్తానాబాద్ మండల బీఆర్ఎస్ నాయకులకు సూచించారు. నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి సర్దార్ రవీందర్‌సింగ్ నేతృత్వంలో సుల్తానాబాద్ ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్ ఆదివారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమాత్యుడు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం నుంచి దాసరిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. వీరివెంట నాయకులు కోమటిపల్లి సదానందం, గుంజ పడుగు హరి ప్రసాద్, గొట్టం మహేశ్, కొండ సత్యనారాయణ, రాంకుమార్, మహేశ్, బైరగొని రవీందర్, కొయ్యడ రమాకాంత్, రమణ ఉన్నారు.

# కారు జోరుకు కాంగ్రెస్ బేజారే

- సీఎం కేసీఆర్ పథకాలే శ్రీరామరక్ష
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- గులాబీ పార్టీలోకి కాంగ్రెస్ నేతలు, మహిళల చేరిక

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 29: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కారు జోరుకు కాంగ్రెస్ బేజారవుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే ప్రజలకు శ్రీరామరక్ష అని అభివర్ణించారు. పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంటకు చెందిన కాంగ్రెస్ నాయకులు, మహిళలు ఆదివారం జిల్లాకేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి దాసరి గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా కారు పార్టీలో చేరికల జోరు నడుస్తుందన్నారు. సీఎం కేసీఆర్ పాలనను చూసే బీఆర్ఎస్‌కు ఆదరణ లభిస్తుందని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అఖండ విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కొత్త, పాతవారు సమష్టిగా పనిచేయాలని, కష్టపడ్డవారికి గుర్తింపు దక్కుతుందని స్పష్టంచేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్, వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, సర్పంచ్ తంగెళ్ల జయప్రద సంజీవరెడ్డి, ఉపసర్పంచ్ ఈదునూరి జాన్, నాయకులు ఈదునూరి వెంకటి, ఈదునూరి నర్సింగ్, తోకిద్, చాంద్ పాషా, సల్లు బాయ్, రాంచంద్రారెడ్డి, సంపత్‌రెడ్డి, ఈదునూరి మల్లేశం, కొండ రాజయ్య, కొండ భూమయ్య, బోయిన పోచాలు, యూసుఫ్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లోకి ఎలిగేడు నేతలు

ఎలిగేడు, అక్టోబర్ 29: ఎలిగేడు మండలం లాలపల్లి మాజీ సర్పంచ్ మీసర గొండ మల్లేశం, హన్మంతు, బొంతల లస్మయ్య, గుడుగుల రాజేశం, చిన్నరాజేశం, హన్మయ్య, ర్యాకల్‌దేవ్ పల్లి, సుల్తాన్‌పూర్ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆ బీఆర్ఎస్ లో చేరారు. వీరికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



బీఆర్ఎస్‌లో చేరిన తుర్కలమద్దికుంట నాయకులు మహిళలతో దాసరి మనోహర్‌రెడ్డి

# గులాబీ జెండా ఎగరేస్తాం

- రామగుండం గడ్డ..బీఆర్ఎస్ అడ్డ
- గ్రహాంతర వాసులకు చోటు లేదు
- ప్రజలు అభివృద్ధిని చూసే ఓటేస్తరు
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్




మాట్లాడుతున్న రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఒకోరుకంటి చందర్

గోదావరిఖని, అక్టోబర్ 29: 'రామగుండం గడ్డపై గులాబీ జెండాను రెపరెపలాడిస్తాం..సింగరేణి కార్మికుల గడ్డ..బీఆర్ఎస్ పార్టీ అడ్డ' అని రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో 60 వేల సాధారణ, 15 వేల క్రియాశీల సభ్యులతో బీఆర్ఎస్ బలమైన రాజకీయశక్తిగా రూపుదిద్దుకున్నదని స్పష్టం చేశారు. ఇక్కడ గ్రహాంతరవాసులకు చోటులేదని పరోక్షంగా కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్‌ను ఉద్దేశించి ఎద్దేవాచేశారు. ఆదివారం గోదావరిఖనిలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావుతో కలిసి విలేకరుల సమావేశంలో విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి రామగుండం నియోజకవర్గంలో ఒక బలమైన శక్తిగా ఎదిగిందన్నారు. రూ. 400 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టాననీ, రోడ్లు, డ్రైనేజీలు, చౌరస్తాల సుందరీకరణ పూర్తిచేశామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను తీర్చుతూ ఈ ప్రాంతంకు మెడికల్ కళాశాల, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, రూ. 26 కోట్లోతో సివిల్ కోర్టు జడ్జి భవనాన్ని మంజూరు చేయించామన్నారు. సీఎం కేసీఆర్ సంపదను పెంచుతూ పేదలకు పంచుతున్నారని.. అలాంటి మహానేతను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని స్పష్టంచేశారు. ఇంత చేస్తున్న ఓర్వలేని కొందరు సోషల్ మీడియా వేదికగా తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, తనకు సంబంధం లేని విషయాలను అంటగడుతూ కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశాంతంగా ఉండే రామగుండంలో కిరాతక రాజకీయానికి తెర లేపుతూ ఒక అలజడిని సృష్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. అరాచకశక్తుల ఆటలు సాగవని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ నేతల అబద్ధపు మాటలను ఇక్కడి ప్రజలు నమ్మబోరని చెప్పారు. అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేస్తున్న తనకు అఖండ విజయాన్ని అందిస్తారనే సంపూర్ణ విశ్వాసం ఉన్నదని పేర్కొన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ అభిషేక్, మాదాసు రాంమ్మూర్తి, నడిపెల్లి మురళీధర్ రావు, బుచ్చిరెడ్డి, రాకం దామోదర్, నూతి తిరుపతి, తోడేటి శంకర్, నవీన్, మారుతి, మొగిలి, పర్లపల్లి రవి, జక్కుల తిరుపతి, చిప్ప రాజేశం, అమరేందర్, అంజయ్య తదితరులు ఉన్నారు.

# సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలి



పెద్దపల్లి, అక్టోబర్ 29: పౌరులు తమ దృష్టికి వచ్చిన కోడ్ ఉల్లంఘించిన ఘటనలపై సీ-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజామ్మిల్‌ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులను పంపిణీ చేయడం లాంటి లైవ్ ఫోటోలు, లైవ్ వీడియోలను సీ – విజిల్ యాప్ ద్వారా తీసి పంపాలని సూచించారు. 100 నిమిషాల్లో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. లైవ్ ఫోటోలు, వీడియోలను తీసేటప్పుడు, అప్లోడ్ చేసే సమయంలో జీపీఎస్ ఆన్‌లో ఉంచాలని కోరారు. 24 గంటలు కలెక్టరేట్ కార్యాలయంలోని సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం అందుబాటులో ఉంటుందన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను, సెల్ నంబర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



# అవ్వా.. కారు గుర్తుకు ఓటేయ్యవా..

అవ్వా..ఆరోగ్యం బాగున్నదా..నేను మళ్లా ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న..నాది కారు గుర్తు జెరా యాదిపెట్టుకో..' అంటూ కోరుకంటి చందర్ ఓ వృద్ధురాలిని ఓటు అభ్యర్థించారు. ఆదివారం రామగుండం బల్దియా పరిధిలోని 29వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం చేశారు. కొత్త బస్టాండ్ ఏరియాలో ఓ వృద్ధురాలిని చూసి ఆమె వద్దకు వెళ్లారు. చేతిలో చెయ్యేసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరగా ఆమె ముసిముసి నవ్వులు నవ్వుతూ మురిసిపోయారు.

- కోల్‌సిటీ, అక్టోబర్ 29